మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## ఘనంగా రాజరాజేశ్వరి అమ్మవారి కళ్యాణోత్సవం

**వెల్దుర్తి, మార్చి 12 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో వెలసిన పురాత రాజరాజేశ్వరి ఆలయంలో కళ్యాణ మహోత్స వం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్స రం జరుపుకునే కళ్యాణోత్స వంలో భాగంగా ఈ సంవత్స రం కూడా జరుపుకోవడం జరిగిందని పండితులు తెలిపారు. లోక కళ్యాణార్థం ఈ కళ్యాణోత్స వాన్ని ఆనవాయితీగా ప్రతి ఏటా నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా రాజరాజేశ్వరి అమ్మవారికి అభిషేకం, లలితా పారాయణం, శివ పార్వతుల కళ్యాణం కార్యక్రమాలను నిర్వహించారు. పరిసర ప్రాంత ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని లలితా పారాయణం, కళ్యాణోత్స వంలో పాల్గొన్నారు. అనంతరం మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మొదట హనుమాన్ గుడి వద్ద నుండి రాజరాజేశ్వరి ఆలయం వరకు డప్పుచప్పుళ్లతో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం గ్రామ దేవతలకు పూజలు నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వనదుర్గమ్మ సన్నిధిలో భక్తుల సందడి

**పాపన్నపేట, మార్చి 12, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గాభవాని మాత ఆలయ ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆయా ప్రాంతాల నుంచి భక్తులు తమ పిల్లా పాపలతో ఆలయానికి చేరుకోవడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసోయాయి. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కుబడిలో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి దుర్గమ్మకు ఒడి బియ్యం, కుంకుమార్చన, బోనాలతో అమ్మవారికి సన్నిదికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలగౌడ్, ఇఓ సార శ్రీనివాస్ ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్రుఎడ్డి, రవి, వీర్కుమార్, తోట నరసింహులు, మరుణాచారి, రాజు, శ్రీకాంత్, సంతోష్లతో తగు ఏర్పాట్లు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులతో ఆలయ అర్చకులు శంకర శర్మ, పార్థీవ శర్మ, మురళీధర్లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసరాలను ఎస్ఐ విజయ్కుమార్ తన సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## కోర మీసాల మల్లన్నకు ముక్కోటి దండాలు

**కొమురవెల్లి, మార్చి 12, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీమల్లికార్జున స్వామి వారి క్షేత్రానికి 8వ అదివారం భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు వేలాది సంఖ్యలో తరలిరావడంతో స్వామివారి అలయం భక్తులతో నిండి పోయింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భక్తులు వేలా సంఖ్యలో మల్లన్న సన్నిధికి తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ట్రాక్టర్లు, అటోలతో పాటు అర్టీసి బస్సుల్లో భక్తులు వేలా సంఖ్యలో తరలి రావడంతో క్షేత్రంలోని పార్కింగ్స్థలాలు వాహనాలతో నిండిపోయాయి. స్వామి వారి క్షేత్రానికి వచ్చిన భక్తులు మల్లన్న స్వామి..మమ్మేలు స్వామి అని చేసిన నినాదాలతో స్వామి వారి అలయం మార్మోగింది. స్వామి వారి దర్శనంతో భక్తులు పులకరించిపోయారు. శనివారం రాత్రి నుంచే భక్తులు తరలివచ్చారు. భక్తులు కోనేటీలో పవిత్ర స్నానాలు అచరించి క్యూలైన్ ద్వారా స్వామి వారి అలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**స్వామి వారిని దర్శించుకున్న తలసాని, పొన్నం ప్రభాకర్**



మల్లికార్జునస్వామిని దర్శించుకున్న పొన్నం ప్రభాకర్

8వ అదివారం సందర్భంగా స్వామి వారిని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అలయ అధికారులు, అర్చకలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలను అందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అలయ ఈవో బాలాజీ, అలయ పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి దగ్గరుండి తగు ఏర్పాటు చేశారు. అలయ పరిసరా ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా డీసీపీ అడ్మిన్ సందెపొగు మహేందర్ నేతృత్వంలో పోలీసు బందో బస్తు ఏర్పాటు చేశారు. డీసీపీ అడ్మిన్ దగ్గరుండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## బండి సంజయ్ని అరెస్ట్ చేయాలి

**బిఆర్ఎస్ జాగృతి మెదక్ జిల్లా అధ్యక్షురాలు మల్లిక**



బండి సంజయ్పై ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

**టేక్మాల్, మార్చి 12, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కవితపై బిజెపి రాష్ట్రఅధ్యక్షులు బండి సంజయ్ వ్యాక్యలు వెనెక్కి తీసుకోవాలని వెంటనే కవితకు క్షమపణ చెప్పాలని బిఆర్ఎస్ జాగృతి మెదక్ జిల్లా అధ్యక్షులు పట్లోళ్ల మల్లిక, మండలపార్టీ అధ్యక్షులు వీరప్పలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన టేక్మాల్లో నిరసనగా ర్యాలీ నిర్వహించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బండి సంజయ్ని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇందు లో టేక్మాల్ ఎంపిపి అధ్యక్షులు స్వప్న, టేక్మాల్ సర్పంచ్ సుప్రజ భాస్కర్, మండల నాయకులు కమ్మరి సిద్దయ్య, రవి,సుధాకర్లున్నారు.

## ఘనంగా గంగమ్మకు జల హారతులు, పూజలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
సిఎం కెసిఆర్ నాయకత్వంలో మంత్రి హరీష్రావు ఇరిగేషన్ శాఖ మ ంత్రిగా ఉన్న సమయంలో శ్రీకారం చుట్టిన మిషన్ కాకతీయ పథకానికి 9 యేండ్లు నిండిన సందర్భంగా నియోజకవర్గంలోని చిన్నకోడూరు, నంగునూర్, నారాయణరావుపేట, సిద్దిపేట రూరల్ మండలాల పరిధిలోని చెరువులలో బిఅర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు, రైతులు అదివారం గంగమ్మ తల్లికి హారతి ఇచ్చి దీప కాంతులను వదిలి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 9 యేండ్లలో 90 యేండ్ల చెరువులకు పూర్వ వైభవం తెచ్చిన ఘనత సిఎం కెసిఆర్, మంత్రి హరీష్రావులకే దక్కుతుందని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఎన్నో చెరవులు నేడు కాళేశ్వర జలాలతో కళకళలాడుతున్నాయన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో మిషన్ కాకతీయ ఫలితాలు స్పష్టంగా కనబడుతున్నాయన్నారు. నేడు మండుటెండ్లలో సైతం చెరువులు, కుంటలు అలుగులు పారుతున్నాయి. చిన్నకోడూరు చెరువులో మిషన్ కాకతీయ పథకం ప్రారంభమై 9 యేండ్లు పూర్తియైన సంతోషంతో చెరువుకు గంగ హారతి ఇచ్చి దీపాలు వదిలారు. నారాయణరావుపేట మండల పరిధిలోని గుర్రాలగొంది చెరువు మం త్రి హరీష్రావు కృషితో నిండు కుండల నేడు నీళ్లు పారుతుండడంతో అనందం వ్యక్తం చేస్తూ జల హారతి ఇచ్చి దీపాలను వదిలారు. నంగునూర్ మండల పరిధిలోని రాజ్గోపాల్పేట చెరువులో గ్రామ ప్రజలు గంగమ్మ తల్లికి హారతి ఇచ్చి దీపాలు వదిలారు. చిన్నకోడూరులో నిర్వహించిన కార్యక్రమాలలో జిలా ్ల పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, బిఅర్ఎస్ నాయకులు రాధాకృష్ణశర్మ, కాముని శ్రీనివాస్, సర్పంచ్ కాముని ఉమేష్చంద్రం, ఎంపిటిసిలు ఇట్టబోయిన శ్రీనివాస్, పానుగంటి శారదరమేష్, సర్పంచ్ కాల్వ ఎల్లయ్య, పిఏసిఎస్ చైర్మన్ కనకరాజు, డీసీసీబీ డైరెక్టర్ నముండ్ల రామచంద్రం, గంగ పుత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. నంగునూర్లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు శ్రీకాంత్రెడ్డి, రాగుల సారయ్య, మహిపాల్రెడ్డి, కృష్ణరెడ్డి, సుమలత, పురేందర్, రంగురాజుగౌడ్, రామచంద్రం, రవీందర్, భూషయ్య, బాలరాజు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



చిన ్నకోడూరు చెరవులో గంగమ్మకు జల హారతి వదుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ

**ఈడీ, సిబిఐలను అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష పార్టీలను**

## అణచి వేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం

**మంత్రి తలసాని శ్రీనివాస్యాదవ్**



స్వామివారిని దర్శించుకుంటున్న మంత్రి శ్రీనివాస్యాదవ్

**కొమురవెల్లి, మార్చి 12, ప్రభాతవార్త :** కేంద్రంలోని బిజెపి సర్కారు ఈడీ, సీబీఐలను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష పార్టీలను అణచివేస్తుందని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్యాదవ్ అన్నారు. అదివారం కొమురవెల్లిలోని శ్రీ మల్లికార్జున స్వామిని మంత్రి తలసాని శ్రీనివాస్యాదవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించి సా ్వమి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటివరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తుంటే దేవుళ్ళతో బిజెపి రాజకీయాలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ నాయకత్వంలో దేవాలయాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. కేంద్రంలోని బిజెపిసర్కారుకు దము ్మంటే అభివృద్ధిలో పోటీ పడాలన్నారు. ప్రశ్నించే గొంతులను నొక్కడం సరి కాదన్నారు.
ఉద్యమాలే ఊపిరిగా చేసుకున్న సిఎం కెసిఆర్ కూతురు కవితను ఇబ్బందులకు గురి చేయ డం ఏమిటని ప్రశ్నించారు. వేల కోట్ల అప్పులు చేసి దేశం విడిచిపెట్టి వెళ్లిన వారిపై ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసిన ఘనత ఎమ్మెల్సీ కవితకే దక్కుతుందన్నారు. మహిళలను కించపరిచేలా బిజెపి రాష్ట్రఅధ్యక్షులు బండి సంజయ్ వ్యాఖ్యాలు చేయడం సరికాదన్నారు. రానున్న ఎన్నికలలో బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## సిఎం కెసిఆర్ హయాంలో ఆలయాలకు మహర్దశ

**మంత్రి తలసాని శ్రీనివాస్యాదవ్**

**జగదేవ్పూర్, మార్చి 12 (ప్రభాతవార్త):**
సిఎం కెసిఆర్ హయాంలోనే ఆలయాలకు మహర్దశ సంతరించుకుంటుందని పశుసంవర్ధక శాఖ, సినిమాటోగ్రీహ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని తీగుల్ నర్సా పూర్ సమీపాన వెలసిన శ్రీకొండ పోచమ్మ అమ్మవారిని సర్పంచ్ గర్నెపల్లి రజితరమేష్తో కలిసి దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కొండపోచమ్మ అమ్మవారి జాతర దినదినాభివృద్ధి చెందుతుందని కొమురవెళ్ళి మల్లన్నతో పాటు కొండ పోచమ్మ అమ్మవారికి భక్తుల రద్దీ పెరుగుతుందని, భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని వచ్చే సంవత్స రం ఆలయ పునర్నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ చేపట్టిన మిషన్ భగీరథ, రైతుబంధు, రైతుబీమా లాంటి సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు.



కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న తలసాని

శ్రీకొండపోచమ్మ అమ్మ వారి పేరుపై కొండపోచమ్మ రిజర్వాయర్, కొముర వెళ్లి మల్లన్న పేరుమీద మల్లన్నసాగర్ నామకరణం చేసి ఆలయాల ప్రఖ్యాతిని నలుదిక్కులా ప్రసిద్ధిగాం చేలా చేశారని తెలిపారు. అంతకు ముందు ఆలయ పూజారులు, సిబ్బంది మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో అమ్మవారి శేషవస్త్రా లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఎసిపి రమేష్, జగదేవ్పూర్ ఎస్ఐ ఎం. కృష్ణమూర్తి, ఆలయ అధికారులు వెంకట్రెడ్డి, కనకయ్య, పూజారులు కృష్ణ, తిరుపతి, గోవర్ధన్, రమేష్, కనకయ్య, లక్ష్మణ్, ఆలయ సిబ్బంది సుధాకర్, హరిబాబు, చందు, అంజయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పశు మిత్రులకు కనీస వేతనం ఇవ్వాలి

**సిద్దిపేట రూరల్, మార్చి 12, ప్రభాతవార్త :** పశు మిత్రులకు కనీస వేతనం ఇవ్వాలని పశు మిత్ర వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసు మాధవి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సిఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అమె పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో డిఆర్డిఎ ద్వారా శిక్షణ ఇచ్చి వారిని పశుసంవర్ధక శాఖకు అప్పగించిందన్నారు. పశు సంవర్ధకశాఖకు, పశు పోషకులకు మధ్య పశుమిత్రులు వారధిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. పశు మిత్రుల కనీస గౌరవ వేతనం ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకోవడం సరికాదన్నారు.పశుసంవర్ధశాఖ నుంచి డబ్బులు ఇవ్వకకుండా రైతుల నుంచి డబ్బులు అడుక్కోవాలని చెప్పడం సరికాదన్నారు. పశు మిత్రులను శ్రమ దోడిపికి గురి చేస్తున్నారని తెలిపారు. పశు మిత్రులకు గుర్తింపు కార్డులు, గ్లౌజులు, మాస్కులు, మెడికల్ కిట్లు ఇవ్వాలన్నారు. పశు మిత్రులకు ఏఐ శిక్షణ ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారానికి రానన్ను రోజుల్లో అందోళనలు చేపట్టడం జరుగుతుందని పశు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా దాసరి కళావతి, అధ్యక్షులుగా పి.శారద, ఉపాధ్యక్షులుగా బి.లావణ్య, ప్రధాన కార్యదర్శిగా లావణ్య, సహాయ కార్యదర్శిగా బి.లక్ష్మీ, కోశాధికారిగా ఎం.సౌజన్య, కమిటీ సభ్యులుగా రేణుక, అరుణ, లత, విజయ, రేఖలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




మాట్లాడుతున్న కాసు మాధవి



బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న దృశ్యం

## బండి సంజయ్ భేషరతుగా క్షమాపణ చెప్పాలి

**అల్లాదుర్గం, మార్చి12 ప్రభాతవార్త:**
భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు చేయడంతో మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అల్లాదుర్గం మండలం బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, అల్లాదుర్గం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లెగడ్డ నర్సింహులు మాట్లాడుతూ ఒక మహిళ అనే సానుభూతి కూడా చూపించకుండా నోటి దరుసుతో అరెస్టు చేయకుండా ముద్దు పెట్టుకుంటారా అంటూ మాట్లాడటం యావత్ ప్రపంచంలోని మహిళా జాతిని అవమానించినట్లే అన్నారు. బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితకు భేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు. మహిళల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన బండి సంజయ్ను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సుభాష్, సోని, శివరాం, రాజు, బేతయ్య, అంజి యాదవ్, బీఆర్ఎస్ నాయకులు అశోక్, శేఖర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు

**గజ్వేల్, మార్చి 12 (ప్రభాతవార్త):**
శ్రీసీతారామ ఉమామహేశ్వరుల దేవాలయంలో రాతి శిల్పాలతో సుందరమైన దివ్యభవ్య నిర్మాణాలు ముఖ్యమంత్రి చంద్రశేఖర్రావు ఉదార స్వభావంతో నూతన నిర్మిత ప్రసాద దేవాలయములలో దేవతా మూర్తుల పున ప్రతిష్ట మహోత్స వం ఘనంగా నిర్వహిస్తున్నారు.శ్రీసీతారామ ఉమామహేశ్వరుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. ఆదివారం ఉదయం 8.30 గంటల నుండి గురుప్రార్థన, గోపూజ, శాంతిపాఠం, స్థాపిత దేవతా ప్రాతఃకాల పూజ, జప పారాయణము, నవగ్రహ మండల దేవతా హోమం, మూర్తి మూర్త్యాధిపతి లోకపాల దేవతాస్థాపన, హోమాలు, ప్రధాన దేవత, ఇతర దేవత మూలమంత్ర హవనములు, వ్యాహృతి హోమములు, జలాధివసితదేవతోద్ధాపనం, నేత్రోన్మీలనం, స్నపనం, ధాన్యాధివాసం, శిఖర ధ్వజ సంస్కారములు, స్థపన పూజనములు నిర్వహించారు. మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రధాన దేవతా, శాంతికపౌష్టిక హోమాలు, అఘోర వ్యాహృతి హోమములు, దేవతా మూర్తులకు శయ్యాధివాసము, షోడశన్యాసములు, న్యాస హోమాలు, ప్రసాద సంస్కారము, న్యాసములు పూజ, ప్రసాదోత్స ర్జనం, ప్రదోషకాల పూజ, హారతి, తీర్థప్రసాద వినియోగం, గర్తరత్నాదిన్యాసములు, యంత్ర ప్రతిష్ట, దేవతా మూర్తుల స్థిరీకరణములు, సాయంత్రం 7 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇదిలా ఉండగా ఆదివారం జరిగిన కార్యక్రమాలలో భక్తుల జయజయ ధ్వానాల మధ్య ఇరు దేవాలయాల ముందు ధ్వజస్థంబాలను ప్రతిష్టించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కాల్వ శ్రీధర్రావు, మున్సిపల్ చైర్మన్ ఎన్సి.రాజమౌళి, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, రాజశేఖర శర్మ, వాసు, బాల్కుమార్, తూం శ్రీధర్, కల్యాణ్ కర్ నర్సింగరావు, గోలి సంతోష్, ఆర్కె, అత్తెల్లి లక్ష్మయ్య, ఓంకార్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**నేడు గజ్వేల్కు మంత్రులు రాక**

శ్రీసీతారామ ఉమామహేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ప్రతిష్ట మహోత్స వ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్రెడ్డి, ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్రావు, ఎంపి కొత్త ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్లు హాజరవుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కాల్వ శ్రీధర్రావు, మున్సిపల్ చైర్మన్ ఎన్సి.రాజమౌళి, మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్లు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే బలి, పూర్ణాహుతి తదితర కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.





ధ్వజస్తంభ ఏర్పాటుకు పూజలు చేస్తున్న అర్చకులు, ధ్వజస్తంభాన్ని క్రేన్ సహాయంతో ప్రతిష్టించిన దృశ్యం




మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు జనార్ధన్

**విద్యార్థులను హాల్ టికెట్ల పేరిట**

## ఫీజుల కోసం వేధిస్తే ఊరుకునేది లేదు

**ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు హాల్ టికెట్ల కోసం విద్యార్థులను ఫీజుల పేరిట వేధిస్తే ఉరుకునేది లేదని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెరిపోతుల జనార్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్లో ఏఐఎస్ఎఫ్ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం అదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మార్చి 15 నుంచి ఇంటర్, ఏప్రిల్ 3 నుంచి పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానున్నాయన్నారు. ఇదే అదునుగా చూసుకోని ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థలు హాల్ టికెట్ల జారీలో విద్యార్థులను ఫీజుల కోసం ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఇంటర్ విద్యాసంస్థలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన స్కాలర్షిప్లు, ఫీజురీయంబర్స్మెంట్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడితేవాలి తప్ప విద్యార్థులను వేధించడం సరికాదన్నారు. విద్యార్థులను ఫీజుల కోసం వేధింపులకు గురి చేస్తే సహించేదిలేదన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సంగెం మధు, సిద్దుల సుమన్, ప్రవీణ్, జనిత్, అదిత్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కంది పంచాయతీ పరిధిలో అక్రమమే సక్రమం?

**పంచాయతీ కార్యాదర్శి రూటే సప"రేటు"**

**సంగారెడ్డి బ్యూరో మార్చి 12,ప్రభాతవార్త:**
నియోజకవకవర్గం పరిధిలోని కంది గ్రామ పంచాయతీలో అక్రమ కట్టడాలను పట్టించుకునే వారు కరువయ్యారని,పిర్యాదులు చేసిన బుట్ట దాఖలవుతున్నాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు.సంబందిత అధికారులు స్వప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారని, ప్రజల సమస్యలను గాని, ప్రభుత్వనిభంధనలను ఆమలుచేయాలనే అలోచన చేయడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఈనెల 6న,గ్రాంపంచాయతీ పరిధిలోని పారిశుద్యంతీరుపై రాష్ట్రమంత్రి హరీష్రావు పర్యటన సందర్భంగా స్థానిక పరిసరాలను చూసి అశ్యర్యపోయి అధికారుల తీరుపై మండిపడ్డ విషయం తెలిసిందే.పంచాయతీ కార్యాదర్శి తీరే సమరేటుగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్వప్రయోజనాలే తప్ప, ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిభంధనలను ఆసరాగా చేసుకొని, ప్రయోజనం పోందడంలో చూపే, శ్రద్ద సమస్యల పరిష్కారంలో చూపడంలేదని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిభంధనలను అతిక్రమించి, నిర్మాణాలు జరుగుతున్న విషయం బహిరంగ రహస్యం అయినా పట్టించుకోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలలో నివాస గృహాలతో పాటు, వాణిజ్య సముదాయాలు, తాత్కలిక నిర్మాణాలు,సెల్లార్ల నిర్మాణం జరుగుతన్న విషయం బహిరంగా విషయం అయినా పట్టించుకోకుండా, వారితో లాలుచి పడి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టుతున్నాడని, గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్యం గురించి సక్రమంగా పట్టించుకోవడంలేదని స్తానికులు ఆరోపిస్తున్నారు. ప్రధాన జాతీయరహదారి కంది గ్రామపంచాయతీ పరిధిలోనుండే పోతుందని, దానికి ఇరువైపుల గల నిర్మాణాలలో కొన్ని అనుమతులు లేకుండా, నిర్మాణాలు జరుగుతున్నాయని,పలుమార్లు పిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.మంత్రి హరీష్రావు స్థానిక పరిస్థితులను చూసి, అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేయడం పంచాయతీలో పారిశుద్యం పరితీరుకు నిదర్శినమని స్థానికులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి అవినీతి మూలంగానే అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని,దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చోరవచూపి బాద్యులైన అధికారులపై చర్యలు తీసుకొని, అక్రమనిర్మాణాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.ఈవిషయమై కంది పంచాయతీ కార్యాదర్శి విధ్యాదర్ను వివిరణ కోరగా, గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న అన్ని నిర్మాణాలు అక్రమ నిర్మాణాలుకావని అన్నారు. అనుమతిలేని నిర్మాణాలు ఉండవచ్చు అన్నింటికి సమధనాలు ఇవ్వడంకుదరదని అన్నారు.

## 22న పంచాంగ శ్రవణం

**పటాన్చెరు, మార్చి12 ప్రభాతవార్త:** ఉగాది పండుగను పురస్కరించుకొని పంచాంగ శ్రవణం నిమిత్తం తేదీ, సమయం నిర్ణయించుటకు ఆదివారం పటాన్చెరులోని చైతన్యనగర్లో శ్రీహనుమాన్ దేవాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కార్పొరేటర్ మెట్టు కుమార్యాదవ్, గూడెం మధుసూదన్రెడ్డిలు పాల్గొన్నారు. పండితులు, పెద్దలతో చర్చించిన అనంతరం ఈ నెల మార్చి 22వ తేదీన బుధవారం సాయంత్రం 5.30 గంటలకు వేద పండితలు చేత పంచాగ శ్రవణం జరుపబడుతుందని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హోరా హోరీగా సాగుతున్న సిఎం కెసిఆర్ క్రికెట్ ట్రోఫీ పోటీలు

**సిద్దిపేట రూరల్, మార్చి 12, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో కొద్దిరోజులుగా సాగుతున్న సిఎం కెసిఆర్ క్రికెట్ ట్రోఫీ సీజన్ -3 హోరా హోరీగా సాగుతుంది. యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేలా ట్రోఫీ రసవత్తరంగా సాగుతుంది. అదివారం జరిగిన మ్యాచ్ల్లో సిద్దిపేట క్రికెట్ స్టేడియంలో నిత్యం శిక్షణ పొందుతున్న శిక్షణార్థ క్రీడాకారులు అద్భుతమైన అటను ప్రదర్శించి విజయం సాధించి క్రీడా స్ఫూర్తిని చాటారు. మంత్రి హరీష్రావు క్రికెట్ స్టేడియంను ఎంతో అభివృద్ధి చేసి యువతలో క్రీడ స్ఫూర్తిని నింపుతున్నారు. చిన్నారుల గెలుపు రేపటి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు గొప్ప స్ఫూర్తిగా నిలువనుంది. సిఎం కెసిఅర్ క్రికెట్ ట్రోఫీలో పాల్గొనే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు బిఅర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్రెడ్డి, కౌన్సిలర్ కలకుంట్ల మల్లికార్జున్లు తగు ఏర్పాట్లు చేస్తున్నారు.

**విజేతలు వీరే...**

జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న సిఎం కెసిఅర్ ట్రోఫీలో అదివారం పలు జట్లు హోరా హోరీగా తలపడ్డాయి. లయన్స్ కింగ్స్, టిహెచ్అర్ కింగ్స్ తలపడగా టిహెచ్అర్ జట్టు గెలుపొందింది. ప్లేయర్ అఫ్ ది మ్యాచ్ అజం అందుకున్నారు. అంజని టీం సలామ్ టీం తలపడగా అంజని టీం గెలుపొందింది. ప్లేయర్ అఫ్ ది మ్యాచ్ అర్ ప్రశాంత్ అందుకున్నారు. అరవింద్, ఇండియన్ సా ్పర్టాన్స్ జట్లు తలపడగా ఇండియన్ స్పార్టాన్స్ జట్లు విజయం సాధించగా ప్లేయర్ అఫ్ ది మ్యాచ్ కీర్తిహాస్ అందుకున్నారు. చాముండేశ్వరీ, నల్లపోచమ్మనగర్ జట్లు తలపడగా చాముండేశ్వరీ జట్లు విజయం సాధించింది. ప్లేయర్ అఫ్ ది మ్యాచ్ అల్లం రాజు అందుకున్నారు.



మ్యాన్ అఫ్ ది మ్యాచ్ అందుకుంటున్న చిన్నారి క్రీడాకారులు



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## బిజెపి చేస్తున్న కుట్రలకు ఎవరూ భయపడరు

**నంగునూర్, మార్చి 12, ప్రభాతవార్త :** బిజెపి చేస్తున్న కుట్రలకు అరాచకాలకు రాష్ట్ర ప్రభుత్వం భయపడదని ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి. రాష్ట్ర అయిల్ ఫామ్ రైతు సొసైటీ వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలు అన్నారు. అదివారం వారు మండల పరిధిలోని సిద్దన్నపేట మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక కేంద్రంలోని బిజెపి సర్కారు బిఆర్ఎస్ నాయకులపై ఈడీ, సీబీఐ విచారణ పేరుతో వేధింపులకు గురిచేస్తుందని మండిపడ్డారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ సర్కారు ముందుకు సాగుతుందన్నారు. రైతుల సంక్షేమానికి దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక పథకాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. సమయం వచ్చినప్పుడు బిజెపికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, మహిపాల్‌రెడ్డి, సంఘు పురేందర్, వేణుచక్రవర్తి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అభ్యుదయ సంఘం నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గం

**సిద్దిపేట రూరల్, మార్చి 12, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణ పరిధిలోని లింగారెడ్డిపల్లిలో అదివారం డాక్టర్ బి.అర్.అంబేద్కర్ సంఘం సాధారణ సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా డాక్టర్ బి.అర్.అంబేద్కర్ అభ్యుదయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ సభ్యులు మెరుగు మహేష్ ఎన్నికల ఇంచార్జిగా వ్యవహరించగా మాల కులానికి చెందిన 144 కుటుంబాల సభ్యులు ఓటును వినియోగించుకున్నారు. ఎన్నికలో అధ్యక్షులుగా మద్దెల రవి, ఉపాధ్యక్షులుగా తప్పట రమేష్, జక్కుల భరత్, ప్రధాన కార్యదర్శిగా మెరుగు మాధవ్, కోశాధికారిగా పోతుల అనందం, క్రీడా కార్యదర్శులుగా మెరుగు మలేష్,మద్దెల శ్రవణ్, బండి అనిల్, సమాచారకర్తగా కోతుల అఖిల్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మెరుగు మల్లేశం, బండి రంగయ్య, పోతుల మోహన్, పోతుల నరసింహులు, మద్దెల ఊషయ్య, మెరుగు రాజు, చింతకింది మల్లేశం , పోతుల రమేష్, మెరుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 14న ఛలో హైదరాబాద్‌కు తరలిరండి

**-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**



కరపత్రాలను అవిష్కరిస్తున్న డిబిఎఫ్ నాయకులు

**గజ్వేల్, మార్చి 12 (ప్రభాతవార్త):** బిజెపి పాలనలో దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఈనెల 14న హైద్రాబాద్ ఇందిరాపార్కు వద్ద మహా ధర్నాకు ప్రజలు తరలిరావాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం గజ్వేల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఛలో హైద్రాబాద్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో తొమ్మిదేళ్ళుగా కొనసాగుతున్న బిజెపి పరిపాలనలో దళితులు, మహిళలు, మైనార్టీలపై రెట్టింపు స్థాయిలో దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని, దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎఫ్‌డిసి చైర్మన్



మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, మార్చి 12 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మతల్లి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ముదిరాజ్ సంఘం నేతలు శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు.ఈసందర్భంగా ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్ళి రూ.50 లక్షల నిధులు మంజూరయ్యేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు.కెసిఆర్ ప్రభుత్వం హయాంలోనే ఆలయాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి చైతన్య శంకర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు డాక్టర్ సత్యనారాయణ, ఆంజనేయులు, భాస్కర్, రవి, నాయకులు నాగరాజు, రాంరెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వజ్రోత్సవ వేడుకలు

**కోహెడ, మార్చి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగళ్ళపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఏర్పడి 75సంవత్సరాలు కావస్తున్న నేపథ్యంలో అదివారం హైస్కూల్ అవరణలో పాఠశాల వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో 75 యేండ్ల నుంచి చదువుకొని వివిధ ప్రదేశాలలో, వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఎంతో ఉత్సహంగా కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల అవరణలో సరస్వతీ మాత విగ్రహానికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థుల సందేశాలు, చిన్నారుల నాట్య ప్రదర్శనలు చూపరులను అకట్టుకున్నాయి. పూర్వ విద్యార్థులు చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమ నిర్వహణకు అర్థిక సహాయం అందించిన దాతలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బండమీది రాజమౌళి, బండిపెల్లి నారాయణ, పాము శ్రీకాంత్, బండారి మధు, ప్రధానోపాధ్యాయులు కె.బాలయ్య, చంద్రశేఖర్, ఎస్ఎంసి చైర్మన్లు బత్తిని సంపత్‌కుమార్, చుక్క సురేష్, పిల్లి నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, తడిసిన సత్యనారాయణ, పిల్లి సంపత్, జగదీశ్వర్, వివిధ గ్రామాలకు చెందిన పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల వజ్రోత్సవాలలో పాల్గొన్న దృశ్యం

# అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి ప్రతీ కార్యకర్త తీసుకెళ్లి ఈ నెల 20న హుస్నాబాద్‌లో పురపాలకశాఖ మంత్రి విచ్చస్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగసభకు అధిక సంఖ్యలో జనం తరలివచ్చేలా కార్యకర్తలు పూనుకోవాలని ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. అభివృద్ధితోపాటు సంక్షేమం అమలుచేస్తున్న తీరును ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రధానంగా కళ్యాణలక్ష్మి పథకానికి 100కోట్ల రూపాయలను నేరుగా అందచేస్తున్న తీరును అందరికి అర్థం చేయించాలని పిలుపునిచ్చారు. రైతుబంధు, విద్యుత్ 24గంటలపాటు నిరంతర సరఫరా, రైతుబీమా, ఆసరా ఫించన్లు అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం ముందడుగు వేస్తున్నా విపక్షాలు చవకబారు ఆరోపణలు చేస్తూ తమ పబ్బం గడుపుకునేలా చేస్తున్న తీరును కార్యకర్తలు ఖచ్చితంగా తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు,రైతుబంధు ద్వారా రైతుల బ్యాంకుఖాతాల్లో 520 కోట్ల రూపాయలను ప్రభుత్వం మ చేసిందని గుర్తుచేశారు. హుస్నాబాద్‌ను విద్యాహబ్‌గా తీర్చిదిద్దిన్నట్లు సతీష్‌కుమార్ కార్యకర్తలకు వివరించారు. దేశంలో బిజెపి పార్టీకి ప్రత్యామ్నాయం కేవలం తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీనేనని సతీష్‌కుమార్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో హన్మకొండ అర్బన్ జడ్పీచైర్‌పర్సన్ మారెపల్లి సుధీర్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు కర్ర శ్రీహరి, హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, అక్కన్నపేట జడ్పీటిసి సభ్యురాలు భూక్య మంగ శ్రీనివాస్‌నాయక్, మార్కెట్‌కమిటీ చైర్మన్ ఎడబోయిన రజనితిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులు ప్రిన్సిపాల్ అర్చన ప్రమోద్ కుమార్

## ఆర్జిన్ హైస్కూల్‌లో మహిళా దినోత్సవం

**పటాన్‌చెరు, మార్చి12 ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని గౌతమ్‌నగర్ ఆర్జిన్ హైస్కూల్‌లో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందరర్భంగా ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అర్చన ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కుంటున్న మహిళలకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. మహిళలకు ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ కోర్స్, కుట్ట మిషన్ శిక్షణ కార్యక్రమాలను ఏప్రిల్ నెలలో ప్రారంభిస్తామన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కుంటున్న మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలు 8985550879 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## పటాన్‌చెరులో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న కాట శ్రీనివాస్‌గౌడ్

**పటాన్‌చెరు, మార్చి 12 ప్రభాతవార్త:** పటాన్‌చెరుపట్టణంలోని మైత్రి గ్రౌండ్ లో ఎండిఆర్ యంగ్ లీడర్ అసోసియేషన్ ఫౌండర్ పృథ్వీరాజ్ నిర్వహిస్తున్న ఇండస్ట్రియల్ క్రికెట్ టౌర్నమెంట్ సెమీ ఫైనల్ మ్యాచ్‌కు హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ యాదగిరి, అమీన్‌పూర్ మండల ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, సామయ్య, ఉప సర్పంచి శ్రీశైలం, కౌన్సిలర్ శశిధర్‌రెడ్డి, విక్రమ్‌గౌడ్, నాగరాజు, సతీష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**జహీరాబాద్ (కోహీర్), మార్చి 12, ప్రభాతవార్త:** ఈ నెల 13వ తారీఖున నియోజకవర్గంలోని కోహీర్ మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ సుజాత నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపిపి అధ్యక్షులు బేగరి మాధవి అధ్యక్షతన ఉదయం 11 గంటలను నిర్వహించే సమావేశానికి మండల సభ్యులు, ఆయా శాఖల అధికారులు సమావేశానికి హాజరుకావాలని ఆమె కోరారు. సమావేశానికి సమయానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని ఎంపిడిఓ సూచించారు.

## నేడు వెల్దుర్తి మండల సర్వ సభ్య సమావేశం

**వెల్దుర్తి, మార్చి12 ప్రభాతవార్త:** నేడు మండల సర్వ సభ్య సమావేశంలో మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొనాలని అన్నారు. సమావేశానికి నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరు కానున్నారని, అలాగే ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల ప్రొసిడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## ఎన్ఎంఆర్ సేవా నిర్వహణ కార్యాలయం ప్రారంభం

**పటాన్‌చెరు, మార్చి 12 ప్రభాతవార్త:** సిఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి పథంలో దూసుకెళ్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. పటాన్‌చెరు నియోజకర్గం బొల్లారం మున్సిపలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ఎంఆర్ సేవా నిర్వహణ కార్యాలయం, చలివేంద్రాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ప్రారంభించారు. దేశ రాజకీయాల్లో కీలక ఘట్టాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ తిసుకురానున్నారని నీలం మధు మదిరాజ్ తెలిపారు. మూడోసారి కేసీఆర్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కావడంతో పాటు దేశంలో సునామీ సృష్టించే విధంగా బీఆర్ఎస్‌ను ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. ఓ ప్రక్క సంక్షేమ పథకాలు మరో ప్రక్క అభివృద్ధితో ముందుకు వెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వం మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తుందన్నారు. ప్రజలందరూ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. పటాన్‌చెరు నియోజకర్గంలో ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎప్పుడూ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహేందర్‌రెడినడ, భాస్కర్‌రెడ్డి, గంతి శంకర్, లోకేష్, బాబు, తలారి కృష్ణ, ఖదీర్, శ్రీను, ప్రసాద్, నారిన్, రాకేష్, బాల్‌రాజ్, నారాయణ, దిలీప్, శ్రీను, ధనుంజయ, మన్నె రాములు, బాల్‌రాజ్, మహేష్, రవి, శ్రీకాంత్, నారాయణరెడ్డి, వెంకటేష్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్

**రామచంద్రాపురం, మార్చి 12, ప్రభాతవార్త:** కాలనీల్లో, గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భారతీ నగర్ కార్పొరేటర్ వన్నెవరం సింధు ఆదర్శ్‌రెడ్డి అన్నారు. ఆదివారం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలో తెలంగాణ మహిళ సేవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించి పరీక్షలు చేయించుకున్నారు. కాగా మెడికవర్ ఆస్పత్రి డాక్టర్లు బిపి, డయాబెటిక్, ఈసీజి, సిబిపి, కార్డియాక్, జనరల్ ఫిజీషియన్ కన్సల్టేషన్ సేవలకు సంబంధించి ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళ సేవ సంఘం అధ్యక్షులు అంజలి, సభ్యులు ఉర్మిళ, అలివేలు, అనసూయ, సుమతి, రత్నమాల, కాలనీవాసులు శశికళ, భాగ్యలక్ష్మి, డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

శివ్వంపేట, మార్చి12 ప్రభాతవార్త: శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, ప్రముఖ సీనియర్ న్యాయవాది కవిత హన్మంత్‌రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. కవిత హన్మంత్‌రెడ్డి కుమారుడి వివాహ వేడుకలు కండ్లకొయ్యలోని కేఎస్ఆర్ కన్వెన్షన్‌లో శనివారం రాత్రి జరిగింది. ఈ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, దంతాన్‌పల్లి సర్పంచి కన్నారం దుర్గేష్, ఎంపీటీసీ సభ్యులు ఆకుల ఇందిరా శ్రీనివాస్, సులోచన ధర్మారెడ్డి, ఉప సర్పంచులు ఎం. నవీన్, ములుగు నాగేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్లు రాంచంద్రంగౌడ్, ఆంజనేయులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సామ వెంకటేష్, పోచయ్య, మల్లారెడ్డి, మురళీధర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వీరేష్ తదితరులు ఉన్నారు.

## రెండు కుటుంబాలను ఆదుకున్న జెడ్పీటీసీ

**శివ్వంపట, మార్చి12 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం బోజ్యా గ్రామ పంచాయితీ పరిధిలోని రెండు బాధిత కుటుంబాలను జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త పరామర్శించి ఆర్థికంగా ఆదుకొని భరోసా కల్పించారు. బోజ్యా తండాకు చెందిన బానోత్ జగన్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మహేష్‌గుప్త వారి ఇంటికి వెళ్లి బాధితునికి చికిత్స నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా అదే తండాకు చెందిన బానోత్ శ్రీనివాస్‌కు ఆక్సిడెంట్ ప్రమాదంలో తీవ్ర గాయాలైనందున అతని కూడా 5 వేల రూపాలయ ఆర్థిక సహాయ అందజేశారు. ఏ గ్రామంలోనైనా ఆపదలో ఉన్న వారిని తప్పకుండా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అందుబాటులో ఉంటూ సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి రాగానే ఎల్లవేలలా ఆదుకుంటానని భరోసా కల్పించారు. కొంత కాలం నుండి తన శక్తి మేరకు నిరవధికంగా నిరుపేద బాధిత కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటున్నానని మహేష్‌గుప్త విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రాజు నాయక్, గ్రామ కమిటీ సభ్యులు భాస్కర్ నాయక్, తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవన నిర్మాణ పనులు పరిశీలన

**మెదక్, మార్చి 12 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని 19వ వార్డు పరిధిలోని ఫతేనగర్‌లో ప్రేయర్ హాల్ వద్ద మహిళా సంఘం భవన నిర్మాణానికి ఆదివారం స్లాబ్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు జయరాజ్, లక్ష్మీనారాయణగౌడ్, కోఆప్షన్ సభ్యులు ఉమర్, భారాస నాయకులు మధు పాల్గొని పరిశీలించారు. ఫోటో రైటప్ ఎస్ఆర్‌డి 10: సమావేశంలో మాట్లాడుతున్న పట్నం మాణిక్యం

## ఘనంగా సంగారెడ్డి శ్రీసరస్వతి శిశుమందిర్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 12,ప్రభాతవార్త:** సంగారెడ్డి మండలం కులబ్‌గూర్ గ్రామం పరిధిలోని శ్రీసరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి.పాఠశాల ఆవవరణలో జరిగిన కార్యాక్రమానికి ముఖ్యఅతిథులుగా డిసిసిబి ఉమ్మడిజిల్లా ఉపాధ్యక్షులు పట్నం మాణిక్యం,బిజెపి నియోజకవర్గం ఇంచార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే హాజరయ్యారు.ఈసందర్భంగా పట్నం మాణిక్యం మాట్లాడుతూ ఎంతో మందిని ఐఎఎస్.ఐపిఎస్‌లను అందించిన ఘనత శ్రీసరస్వతి శిశు మందిర్‌కు ఉందని అన్నారు. పాఠశాల అబివృద్దికి తనవంతు సహకారం ఏల్లప్పుడు ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విధ్యార్థులు చేసిన ఆసనాలు, ఉపాన్యాసాలు,నృత్యాలు అహుతులను అకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు, నరసింహ్మగౌడ్, శివరాములు, దాసుగారి కిష్టయ్య, అంజనేయులు, రాజయ్య, పి.సురేందర్, పాఠశాల భోధనా, భోదనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యం

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 12,ప్రభాతవార్త:** ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తామని నియోజకవర్గంలోని కంది ఉపసర్పంచ్ మహ్మద్ ఖాజా ఖురేషి అన్నారు. ఆదివారం సంగారెడ్డిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎఫ్రైడ్ వెంచర్ లోగోనే అయన ఆవిష్కరించి,పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేవిధంగా ఏర్పాట్లు చేశామని అన్నారు. సమావేశంలో నిర్వాహకులు మహబూబ్ ఖురేషి,అబ్దుల్ ఖురేషి,మోహసిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ది వినాయక ఆలయ వార్షికోత్సవం



సిద్ది వినాయక ఆలయంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

**చిన్నశంకరంపేట, మార్చి 12, ప్రభాతవార్త:** పట్టణంలో వెలసిన సిద్ది వినాయక ఆలయ 7వ వార్షికోత్సవాలను ఆలయ కమిటి ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, హోమం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వార్షికోత్సవాలలో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు హాజరై మొక్కులను చెల్లించుకొని, తీర్థప్రసాదాలు స్వికరించారు.

## శిక్షణ తరగతులకు ఎంపికైన కామారం సర్పంచి యాదగిరి

**చిన్నశంకరంపేట, మార్చి 12, ప్రభాతవార్త:** మండల పరిధి కామారం గ్రామ సర్పంచి పూలపల్లి యాదగిరి యాదవ్ నేడు భాగ్యనగరంలో నిర్వహించే పంచాయతీ రాజ్ విభాగం పాఠశాల అభివృద్ధి, ప్రణాళిక శిక్షణ తరగతులకు ఎంపిక చేసినట్లు డీపీవో సాయిబాబ ఒ ప్రకటనలో తెలిపారు. పాఠశాలల విద్యా వ్యవస్థలో గ్రామాభీవృద్ధి, పంచాయతీ రాజ్ పాత్ర వంటి అంశాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు.

## రేపటి నుంచి సప్తహా భజన ప్రారంభం

**మనూర్, మార్చి 12, ప్రభాతవార్త:** మండలంలోని మాయికోడ్ గ్రామం లో ఈనెల 14వ తారీఖు నుంచి సప్తహా భజన కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామంలోని రేవపయ్య ఆలయ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం లాగే ఈ మారు సైతం ఆలయంలో భజన కార్యక్రమాలను వారంరోజులపాటు రౌండ్ ద క్లాక్‌గా (24 గంటలు) చేపట్టామన్నారు. ఆలయంలో వార్షికోత్సవ ఉత్సవాలు తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది పర్వదినం వరకు కొనసాగుతాయన్నారు.



మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి

## బండి సంజయ్ భాష, మాట తీరు మార్చుకో

**బిఆర్ఎస్ నేత మోహన్‌రెడ్డి**

**మిరుదొడ్డి, మార్చి 12, ప్రభాతవార్త :** బిఅర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యాలు చేయడం సరికాదని బిఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. అదివారం అయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితను మహిళ అని చూడకుండా బండి సంజయ్ బాధ్యతాయుతమైన పదవిలో ఉండి సాటి మహిళ ఎమ్మెల్సీపై అనుచిత వా ఖ్యాలు చేయడం అవహేళనగా మాట్లాడడం అయన స్థాయికి తగదన్నారు. రోజు రోజుకూ బండి సంజయ్ భాష తీరు అధ్వనంగా మారుతుందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ సమాజం నుంచి ప్రతిఘటన తప్పదన్నారు. బండి సంజయ్ భాష, మాట తీరును మార్చుకోవాలన్నారు.

## తెలంగాణ అమరవీరుల స్థూప సందర్శన



అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**మిరుదొడ్డి, మార్చి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండాపూర్‌లో నిర్మించిన తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపాన్ని 1969 మలిదశ తెలంగాణ ఉద్యమకారులు సందర్శించి పూలమాలలువేసి టి.విద్యార్థి ఉద్యమ కారులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, నంది అవార్డుగ్రహిత, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ నందిని సిధారెడ్డి మాట్లాడుతూ కొండాపూర్‌లో తెలంగాణ ఉద్యమ కారుల త్యాగాలను పోరాటాలను శాశ్వతంగా నిలిచిపోయేలా స్థూపం నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమకారుల అమరవీరుల స్థూపాన్ని ఇలాంటి మారుమూల గ్రామంలో నిర్మిచండం అనేది గర్వించదగ్గ విషయమన్నారు. అమరవీరుల స్థూపం తెలంగాణ విద్యార్థి ఉద్యమ అమ రుల ప్రతీక అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన అమరుల త్యాగ ఫలితం గానే సిద్దించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా జెఏసి చైర్మన్ గొట్టిపర్తి పాపయ్యగౌడ్, తిరుపతిరెడ్డి, నరసింహారెడ్డి, బిక్షపతి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్, పెద్ది రాజు, అందే ప్రవీణ్, రాంచందర్‌రావు, యాదగిరి, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## రేపు అనభేరి, సింగిరెడ్డిల వర్ధంతి

**హుస్నాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** తెలంగాణ రైతాంగ పోరాట యోధులు అమరులు అనభేరి ప్రభాకరరావు,సింగిరెడ్డి భూపతిరెడ్డితో పాటు అమరులైన పోరాట యోధుల వర్ధంతి వేడుకలు మంగళవారం నాడు ఉదయం 10గంటలకు అనభేరి ప్రభాకరరావు విగ్రహంవద్ద ద్విచక్రవాహన ర్యాలీతో అక్కడినుండి ఊరేగింపుగా తరలివెళ్ళి మహ్మదాపూర్ గుట్టల్లో అమరత్వం చెందిన సమాధుల స్థలంలో సంస్మరణ సభను నిర్వహించి వారి స్ఫూర్తితో పోరాటాలకు కదం తొక్కుతామని సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలునిచ్చారు.సంస్మరణ సమావేశానికి పార్టీ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంత ం చేయాలని పిలుపునిచ్చారు.సమావేశం అనంతరం హుస్నాబాద్ పట్టణంలోని అనభేరిసింగిరెడ్డి అమరుల భవన్‌లో సాయంత్రం మూడు గంటలకు పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు, కౌన్సిల్ సభ్యులు, మండల కార్యదర్శులు, మండల కౌన్సిల్‌సభ్యులు,గ్రామ కార్యదర్శులతో పాటు ప్రజాసంఘాల సభ్యుల విస్తృత స్థాయిలో సమావేశం నిర్వహించనున్నట్లు మంద పవన్ పిలుపునిచ్చారు.సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## పద్మశాలి సమాజం అధ్యక్షుడిగా రచ్చ సిద్దు



నూతన అధ్యక్షున్ని అభినందిస్తున్న దృశ్యం

**నంగునూర్, మార్చి 12, ప్రభాతవార్త :** పద్మశాలి సమాజం ప్రత్యేక సమావేశాన్ని అదివారం నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రచ్చ సిద్దు, ఉపాధ్యక్షులుగా దాసరి రాజు, కోశాధికారిగా అకుబత్తిని రాము, ప్రధాన కార్యదర్శిగా అరగొండ శశిలను ఎన్నుకున్నారు. యువ జన విభాగం అధ్యక్షులుగా దాసరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా డికొండ భాను, ప్రధాన కార్యదర్శిగా పోతన వినోద్, కోశాధికారిగా కొరాంపుడి రాజేష్, కార్యవర్గ సభ్యులుగా బింగి రవీందర్,చిప్ప శ్రీధర్, మల్లేశం, మహేష్, రాజు, హరిప్రసాద్, శ్రీనివాస్, అంజనేయులు, కిషోర్, చందు, పవన్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పద్మశాలి సమాజం పెద్దలు శంకరయ్య, రామలింగం, అత్మరాములు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణానికి శవపేటిక వితరణ

**హుస్నాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఉపయోర్థం హుస్నాబాద్ పట్టణంలో శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ అలయెన్స్‌క్లబ్, హుస్నాబాద్ డైమండ్ సంయుక్త ఆధ్వర్యంలో శవపేటిక(డెడ్‌బాడీఫ్రీజర్)ను అందచేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ సుదూర ప్రాంతాలకు చెందిన వారు ఎవరైనా మరణించి శవాన్ని ఇక్కడకు తీసుకువస్తే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు జరిగేవని ప్రస్తుతం అందించిన ఈ ఫ్రీజర్‌వల్ల ఇక్కట్లు తొలగిపోతాయని ఇక్కడి ప్రజనీకం సద్వినియోగం చేసుకవాలని సతీష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. వితరణ చేసిన క్లబ్ సభ్యులను అభినందిస్తేనే ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో డి స్ట్రిక్ గవర్నర్ మోర అంజయ్య,క్యాబిరెట్‌ట్రెజరర్ దూడం నాగభూషణం, మున్సిపల్ వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజినతిరుపతిరెడ్డి, వెల్దండి లక్ష్మిపతి,వడ్డేపల్లి బాలయ్య, చింతకింది శ్రీనివాస్, చందుల వీరసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అలిరాజపేటలో ఉచిత వైద్య శిబిరం

**జగదేవ్‌పూర్, మార్చి 12 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అలిరాజపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ మొగిలి లక్ష్మి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్త మీరాబాయి హాస్పిటల్ గజ్వేల్ వారి సౌజన్యంతో ప్రజలకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలకు ఉచితంగా బిపి, షుగర్, తదితర పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం కొత్త శ్యాంసుందర్, నందకిషోర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చిన్నశంకరంపేట, మార్చి 12, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన రెడ్డిబాగులు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆర్థిక సహాయాన్ని పంపగా, పట్టణ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉదయ్ కుమార్ ఆదివారం బాధిత కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో మేడి సాయి, మైపాల్, పద్మారావు, సిద్దిరాంలు, సత్యనారాయణ, గోపాల్, శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద

## హామీల అమలుకు పోరాటాలు చేద్దాం

**-సిపిఐ పట్టణ కార్యదర్శి వినోద**

**సదాశివపేట, మార్చి 12, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో అటు కేంద్రంలో అధికారం కోసం భారతీయ జనతాపార్టీ, ఇటు రాష్ట్రంలో పాలన కోసం బిఆర్ఎస్ పార్టీలు చేసిన హామీల అమలుకై పోరాటాలు చేయాల్సిన అవసరం ఏర్పడిందని, అందుకు ప్రజలు సద్దం కావాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పి.వినోద పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వినోద మాట్లాడుతూ నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశాలు, మూడు ఎకరాల భూమి, రెండు పడకల ఇండ్లులాంటి హామీలు నేటికీ అమలు కాలేదన్నారు. రాష్ట్రంలో రెండు పర్యాయాలు అధికారం చేపట్టినా బిఆర్ఎస్ చేసిన హామీలను మాత్రం అమలు చేయలేకపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేసిన హామీలను అమలు చేసే పరిస్థితిలో అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కనడబటం లేదన్నారు. ప్రజలకు మోసం చేసేందుకు ఆయా పార్టీలు రానున్న ఎన్నికల్లో మరు మారు హామీలు గుప్పించే ఆస్కారాలు ఉంటాయని, ప్రజలు మరోమారు మోసపోకుండా సామాన్య ప్రజలకు చైతన్యవంతులను చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు సతకలి దత్తు స్వామి, శంకరప్ప, మహబూబ్ అలీ, యాకూబ్ అలీ, పూలమ్మ, సంధ్యారాణి, లక్ష్మి, రజియా బేగం, సుల్తానా పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్వాస మీద ధ్యాసే ధ్యానం.. కంగ్టలో భారీ ర్యాలీ



కంగ్టిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**కంగ్టి, మార్చి 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో ఆదివారం మహా కరుణ-మెగా శాఖహర్ ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని సుభాష్‌చంద్ర బోస్ కూడలి నుంచి బసవేశ్వర్ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ గ్రామంలోని రామాలయం వరకు చేరుకుంది. ఆలయంలో జగద్గురువు బ్రహ్మర్షి పితామహ సుభాష్ పత్రిజి మార్గదర్శకంలో పిరమిడ్ ఏర్పాటు చేసి అందులో ధాన్యాన్ని కొనసాగించాలని సూచించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తెలంగాణ పరిమిడడ్ సేవాదళ్ బాధ్యులు భూపతిరాజు, జడ్పీటిసి కోట లలిత ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఉప ముఖ్యమంత్రి

**చౌటకూరు, మార్చి 12, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో నిర్వహించిన నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా పాల్గొన్నారు. గ్రామానికి చెందిన క్రిస్టఫర్ కుమార్తె పుట్టువల్లెల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుభకార్యానికి చేరుకున్న దామోదర్ రాజనర్సింహా చిన్నారిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెసన పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, స్థానిక సర్పంచ్ వీరమణి మొగులయ్య, నాయకులు సత్తి దశరథ్, రామాగౌడ్, వర్కల రమేష్ పంతులు, శ్రీనివాస్, ఎండి కైసర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ అధ్యక్షుడిగా రాజు




జిల్లా వెయిట్ లిఫ్టింగ్ అధ్యక్షులు రాజును సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, మార్చి 12, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ కార్యవర్గాన్ని ఆదివారం పట్టణంలోని పిఎంఆర్ హైవే గార్డెన్‌లో ఎన్నుకున్నారు. వేయిట్ లిఫ్టింగ్ రాష్ట్ర అసోసియేషన్ బాధ్యులు శివకుమార్, ఒలంపిక్ అసోసియేషన్ ఎండి వెంకటేశం, తెలంగాణ వేయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డి సాయిలులు హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా పిఎంఆర్ డెవలపర్ కౌన్సిలర్ పులిమామిడి రాజు, ఉపాధ్యక్షులుగా సాతాని శ్రీశైలం, పి రమేష్, సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గొల్ల దశరథ్, కోశాధికారిగా బి నాగేష్, సంయుక్త కార్యదర్శులుగా అనిల్, చాపల వెంకన్న, నల్ల సాయికుమార్, కార్యవర్గ సభ్యులుగా సాయి కిరణ్, సంగన్న, హరీష్, హేమలతలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. గ్రామ స్థాయిలో ఉన్న వేయిట్ లిఫ్టింగ్ యువతను వెలుగులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో వేయిట్ లిఫ్టింగ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## 51సార్లు రక్తదానం చేసిన అనిల్‌కు సన్మానం



అనిల్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**సదాశివపేట, మార్చి 12, ప్రభాతవార్త:** రక్తదానంతో నిండు ప్రాణాలకు ప్రాణం పోసే అవకాశం ఉంటుందని బత్తుల అనిల్ అన్నారు. పట్టణానికి చెందిన అనిల్ ఇంత వరకు 51 మార్లు రక్తదానం చేసి అందరితో శభాష్ అనిపించుకున్నారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రక్తదానం చేస్తూ అందరికి ఆదర్శంగా ఉన్న అనిల్‌ను బసవ యూత్ బాధ్యులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## పుల్‌కుర్తిలో నిత్యావసర సరుకుల పంపిణీ

**మనూర్, మార్చి 12, ప్రభాతవార్త:** మండలంలోని పుల్‌కుర్తి గ్రామానికి చెందిన పేద కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు ఆదివారం పంపిణి చేసి తమ దాతృత్వాని చాటుకున్నారు. గ్రామానికి చెందిన చాపల రమేష్, ఎన్నెమూరి విఠల్‌లు ఇటీవల అకాల మృతి చెందారు. కుటుంబ పెద్దలు తిరిగిరాని లోకాలకు చేరిపోవడంతో కుటుంబీకులు పడుతున్న అవస్థలను గుర్తించిన గ్రామానికి చెందిన బిరాదర్ దత్తు సిద్దారెడ్డి, నర్సింలు సహకారంతో రెండు కుటుంబాలకు ఒక నెల రోజులకు సరిపడా సరుకులు అందించారు. కార్యక్రమంలో గ్రామస్థులు విష్ణువర్ధన్‌రెడ్డి, ముస్తఫా, శ్రీకాంత్‌రెడ్డి, నగేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**మనూర్, మార్చి 12, ప్రభాతవార్త:** మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజిబివి)లోని 10వతగరతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నుు,పెన్సిళ్ల దాత సహకారంతో ఆదివారం అందించినట్లు ప్రిన్సిపాల్ సంతోషికుమారి పేర్కొన్నారు.మండలంలోని దోసపల్లి గ్రామానికి చెందిన బిరదర్ దత్తు సొంత ఖర్చులతో విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రి అందించారని, విద్యార్థులకు చేయూత అందించిన దాత దత్తుకు ప్రిన్సిపాల్ అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిద్దారెడ్డి, నర్సింలు, విష్ణువర్ధన్‌రెడ్డి, సత్యనారాయణ, అశోక్, మారుతి, జగదీశ్వర్‌రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, మహిళ కమీషన్ చైర్మన్‌ను సనా మ్మనించిన చైర్మెన్ గోపాల్‌రెడ్డి



గుమ్మటాల బండి, బండ్ల ఊరేగింపు దృశ్యం

# అంగరంగ వైభవంగా బండ్ల ఊరేగింపు

**-జాతరలో దప్పుచప్పుల దరువులు...**
**పోతరాజుల గావుకేకలు...**
**-శివసత్తుల పూనకాలు....భక్తులు శ్రీ నల్ల పోచమ్మ నామ స్మరణలతో**
**-బోనాలతో తునికి నేల తడిసిముద్దయింది**
**-బండ్ల ఊరేగింపులో దుమ్ము రేపిన కోడెలు**

**కౌడిపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:**

తునికి శ్రీనల్లపోచమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భక్తుల జన సంద్రం నడుమ అంగరంగ వైభవంగా బండ్ల ప్రదర్శన కార్యక్రమం కొన సాగింది. జాతర ఉత్సవాలతోపాటు ఎంతో విశిష్టత కల్గిన బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించడానికి మండల పరిసరా ప్రాంతాల గ్రామాలతో పాటు నియోజక వర్గంలోని ప్రజలతో పాటు, హైదరాబాద్ జంట నగరాల నుండి పెద్ద ఎత్తున భక్తులు జాతర ఉత్సవాలను తిలకించి, అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. జాతరలో ఎక్కడ చూసిన గుడారాలు కనిపించడం జరిగింది. గుడారాల నుండి అమ్మవారికి బోనాలను సమర్పించడానికి డప్పు చప్పుల దరువుల నడుమ, శివసత్తుల పూనకా లతో నల్ల పోచమ్మ అమ్మవారి నామస్మరణతో ఊరేగింపుగా వచ్చి బోనాలను ఆలయ చుట్టు ప్రద క్షణలు చేసి బోనం నైవేద్యంపెట్టి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి భక్తులు ఒడి బియ్యాలు, కుంకుమార్చనలు చేసి, జంతు బలి ఇచ్చి తమ కొరిన కోరికలు తీర్చినందులకు మొక్కలు తీర్చుకు న్నారు. కాగా హైదరాబాద్ నుండి వచ్చిన హిజ్రాల బృందం శ్రీ నల్ల పోచమ్మ తల్లికి బోనాలను ప్రత్యేక ఆకర్షణతో దప్పుమేళాల నడుమ ఊరేగింపుగా వచ్చి సమర్పించడాని జాతర ఉత్సవాలను తిలకించడానికి విచ్చేసిన భక్తులు తిలకించి ఆనందోత్సవాలను గడిపినారు. ఉదయం తునికి జాతరను సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడానికి విచ్చేసిన ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, మహిళ కమీషన్ చైర్మెన్ సునీతారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా,లను ఈఓ మోహన్ రెడ్డి, చైర్మెన్ తాళ్ల గోపాల్‌రెడ్డిలు ఆలయ ప్రదాన అర్చకులచేత పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పల్కి, అమ్మవారికి ప్రధాన ఆర్చకులు ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ ఈఓ, చైర్మెన్‌లు వారికి శాలువాతో సన్మానం చేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఈఓ మహిళ కమీషన్‌చైర్మెన్, ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి తప్పకుండా శ్రీ నల్ల పోచమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామి ఇచ్చారు.

**జాతరలో ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగుకుండా తగు చర్యలు:**

బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మధార్ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై శివ ప్రసాద్ రెడ్డి పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తీతో తగు చర్యలు తీసుకున్నారు. ఈ యేడు దాదాపు 30 బండ్లు బండ్ల ప్రదర్శనలో పాల్గొనగా, గుమ్మటాల బండి ప్రత్యేక ఆకర్షణగా నిల్చింది. ఆలయం వద్ద ఏలాంటి త్రాగునీటి సమస్య రాకుండా ఈఓ తన సిబ్బదితో చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి సాయిలు, ఉప సర్పంచ్ మాణిక్య రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మెన్లు చల్లా మల్లేశం, బండ సాయాగౌడు, ఆలయ కమీటి సభ్యులు పాలక వర్గ సభ్యులు కోలా శ్రీనివాస్, దొంతుల దుర్గయ్య, ఎర్ర లింగమయ్య, కె.ధన లక్ష్మి, వెంకటస్వామి, తలారి గోపాల్, రాజబోయిన శివరాజు, ఉప్పరి రవి సాగర్, సంతోష్ కుమార్, మంగలి స్వామి, ఆంజా గౌడు, శంకర్, తాళ్ల నారాయణ రెడ్డి ఆలయ సిబ్బంది వెంకట్ రెడ్డి, ఏడుపాయల వనదుర్గ సినియర్ ఆసిస్టెంట్ సూర్య శ్రీనివాస్ గౌడు, మల్లికార్జున్‌రెడ్డి, శ్యామ్, రమేష్ గౌడు, పూజార్లు, పోలీసులు, గ్రామ పెద్దలు శేఖర్, వాలంటీర్లు, భక్తులు తదితరలు ఉన్నారు.

## చిల్లర రాజకీయాలు మానుకోండి

**- నేతలపై నిందలు వేస్తే సహించం**

**- కాంగ్రెస్ నేతలకు హెచ్చరికలు చేసిన బిఆర్ఎస్ నేతలు**

**నందిగామ మార్చి12,ప్రభాతవార్త :** ఓటు -సీటు కోసం విలువలు మరిచి,స్వార్థ ప్రయోజనాల కోసం నీచ రాజకీయాలు చేస్తే సహించేది లేదని అంతిరెడ్డిగూడకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ముక్త కంఠం తో హెచ్చరించారు.ఆదివారం నందిగామ మండలం అంతిరెడ్డి గూడ గ్రామంలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు.కొత్తగా ఏర్పడిన అంతిరెడ్డిగూడకు పంచాయతీ ఎన్నికలు జరగకుండా బీఆర్ ఎస్ నేతలు ఆపారని బురద జల్లడం సరికాదన్నారు.ఎన్నికలలో గెలి చిన నందిగామ గ్రామపంచాయతీ పాలకవర్గం పూర్తి స్థాయిలో ఐదెండ్లు కొనసాగించాలనే నేపంతోనే సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి సుప్రీం కోర్టు వెళ్లి స్టే తెచ్చారని ఉప సర్పంచ్ తెలిపారు.అంతిరెడ్డిగూ డ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది. సర్పంచ్ వెంకట్ రెడ్డి కాదా? అని ప్రశ్నించారు.స్వార్థ రాజకీయాల కోసం వీర్లపల్లి శంక ర్ మాటలు విని అన్నదమ్ములా వున్న అంతిరెడ్డిగూడ,జంగోని గూడ, గ్రామ యువకుల మధ్య రాజకీయ కార్చిచ్చు రగిల్చారని ధ్వజమెత్తా రు.ఈ సమావేశంలో చెన్నయ్య గడ్డల శ్రీశైలం, శేఖర్, జి.హన్మంతు, ఎం.ప్రవీణ్, వెంకటేష్, రాజు,గడ్డల యాదగిరి, పాండు, పి.రాజు, వెదంచారి, మహేష్, ఎం.సత్యం, శివ్వప్ప, లక్ష్మీనారాయణ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో విద్యార్థులకు శిక్షణ

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 12,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫిర్జాపూర్ గ్రామంలో ఆదివారం కరాటె విద్యార్థులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ రాజు ఆద్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా ఛీఫ్ ఇన్స్టక్టర్ రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కరాటే విద్య ఎంతో ఉపయోగప డుతుందని అన్నారు. కాస్లాబాద్, రావిర్యాల, కాస్లాబాద్‌తాండల నుంచి 80మంది విద్యార్థు లకు శిక్షణ ఇచ్చినట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో యాద య్య, రాములు, ఎల్లప్ప, తాహెర్, సికిందర్ పాల్గొన్నారు.

## మురుగు నీటితో దర్శనమిస్తున్న పల్లెలు

**పట్టించుకోని పాలకులు : బోయ కుర్మయ్య**

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 12,(ప్రభాతవార్త):** బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి పరచడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లచ్చంపేట గ్రామంలో ప్రజా గోస బిజెపి బరోసా బస్తిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆయా కాలనీలలో పర్యటించారు. గ్రామంలోని ఆయా కాలనీలలో మురుగు కాలువలు లేకపోవడం వల్లన మురుగు నీరు మొత్తం రోడ్లపై పారుతుందని అన్నారు. దీంతో ప్రజలకు అంటురో గాలు వచ్చే అవకాశం ఉందని ఆయన పెర్కొన్నారు. గ్రామంలో ఎప్ప టి కప్పుడు పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆయన తెలిపారు. అలాగే గ్రామంలో సిసి రోడ్లు లేకపోవడం వల్లన వర్షాకాలంలో రోడ్లు మొత్తం బురదమయంగ మారె అవకాశం ఉందని ఆయన తెలిపారు. గ్రామానికి బస్సు సౌకర్యం కూడ లేదని అన్నారు. సంబధిత అధికారులు స్పందించి గ్రామంలో గల సమస్య లను పరిష్కరించాలని లేని యెడల బిజెపి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సురేష్, కృష్ణయ్య, యాదయ్య, హరిప్రసాద్, శ్రీకాంత్, నర్సింహులు, శ్రీశైలం, సత్యం, బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 12, ప్రభాత వార్త:**

మండలంలోని అవుశాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన గీత కార్మికుడు బబ్బూరి అశోక్ గౌడ్ కుటుంబ సభ్యులకు ఆదివారం బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా పదిహేను వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. తాటి చెట్టుపై నుండి కిందపడి మృతి చెందిన గీత కార్మికుడు అశోక్ గౌడ్ కుటుంబ సభ్యులకు మంత్రి మల్లారెడ్డి ట్రస్ట్ తరపున ఐదు వేల రూపాయలు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి తరపున ఐదువేల రూపాయలతో కలిపి పదివేల రూపాయలు విరాళంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన మండల బీఆర్ఎస్ నాయకుడు డొంకెని శంకర్ గౌడ్ ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గీత కార్మికుడి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు డొంకెని బిక్షపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ కొట్టి గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం, స్థానిక నాయకులు బాబుగౌడ్, ఎం. వెంకటేష్, గోరుకంటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

**ఆల్ఇండియా అంబేద్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బ్యేగరి రాజు అధ్యక్షతన**

## నూతన అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక

**మొయినాబాద్, మార్చ్ 12, ప్రభాతవార్త :**

మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్ష కమిటిని నియమించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా ఆల్ఇండియా అంబేద్కర్ యువజనసంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు బ్యేగరి రాజు అధ్యక్షతన ఈ నూతన కమిటిని నియమించారు, ఈ కార్యాక్రమానికి పెద్ద ఎత్తున గ్రామ యువకులు పాల్గొన్నారు, ఈ సందర్బంగా వారిని ఉద్దేశించి బ్యాగరి రాజు మాట్లాడుతూ ఈ దేశంలో ఏవరికోసమైనా, ఏవరి సిద్ధాంతాల కోసమైనా పాటుపడాలన్నా, పనిచేయాలన్నా, అది ఒక అంబేద్కర్ కోస మే చేయాలన్నారు, అంబేద్కర్ అంటే అందరివాడని ఈ సమాజం నిజంగా ఏ రాజ కీయ ప్రలోబాలకు గూరిచేయకుండా ఏ స్వార్ధం లేకుండా పాటించినప్పుడు ఈ దేశ స్దితిగతులు మారుతాయని, ఈ దేశంలో పుట్టిన ప్రతి ప్రాణికి అంబేద్కర్ స్వేచ్ఛాని చ్చాడన్నారు, కులాలకు, మతాలకు అతీతంగా డా.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించా రన్నారు, అంబేద్కర్ లేకుంటే అనగారిన వర్గాలు నేటికి స్వేచ్చకు, హక్కులకు అం దనంత దూరంలో ఉండేదని గుర్తుచేశారు.

యువకులంతా అంబేద్కర్ సిద్దాం తాలను ఈ సమాజంలో కి తీసుకేళ్లడానికి ముందుకురావాలని పిలుపునిచ్చా రు, అనంతరం కమిటి ని నిమించారు, నూతన కమిటిలో గ్రామ కమిటి అధ్యక్షు నిగా గడ్డం కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఉపాధ్యాక్షులుగా దప్పుశ్రీనివాస్, ఎర్ర రాములు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం సుధాకర్, ప్రచార కార్యదర్శిగా కత్తుల అశోక్, గడ్డం మల్లేష్, కోశాధికారి గడ్డం సుధాకర్, సాంస్కృతిక కార్యాదర్శి ఎర్ర ప్రవీణ్, గడ్డం చందు, సలహాదారులుగా ఎర్ర బుచ్చయ్య, గడ్డం రాజు, గడ్డం నవీన్, చిల్కూ ర్ రాములు, ఎర్ర యాదయ్య, కార్యవర్గ సభ్యులు మొల్గరి మల్లేష్, ఎర్ర కుమార్, తధితరులు నూతన కమిటిలో భాగస్వాములయ్యారు, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు రాజు మాట్లాడుతూ నూతన కమిటి అధ్యక్షులు మరియు కమిటికి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సమయం నుండి మీరంతా అంబేద్కర్ సైనికులుగా పనిచేయాలన్నా రు, అద్యక్షుడు గడ్డం నవీన్ మాట్లాడుతూ నాకు ఇంత గోప్ప అవకా శాన్ని ఇచ్చిన ఆల్ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు రాజు అన్నకు మరియు నాకు సహకరించిన గ్రామస్దులకు కృతజ్ఞాతలు తెలిపుతు, అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తానని, అంబేద్కర్ యొక్క ఆలోచనా విధానం ప్రతి ఒక్కరి గుండెకు తాకేట్టుగా పనిచేస్తానన్నారు.

# ఘనంగా బోనాల ఊరేగింపు ఉత్సవాలు

కౌడిపల్లి, మార్చి 12, ప్రభాతవార్త:

నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి స్వగ్రామమైన కౌడిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే స్వయంగా గ్రామ దేవతల ఆలయాలను పున:నిర్మాణం చేసి, విగ్రహా ప్రతిష్ట నిర్వహించిన పిధప నిర్వహించే గ్రామ దేవతుల బోనాల ఊరేగింపు ఉత్సవాలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి కౌడిపల్లి నూతనంగా వెలసిన శ్రీ పోచమ్మ, శ్రీ రేణుకా యేల్లమ్మ దేవతులకు గ్రామ పురోహితులు కోలచల రాజేశ్వర్ శర్మ, వేద పండితులు కోలచల సృజన్ శర్మ, కోలచల సుమన్‌శర్మలు మూల విరాట విగ్రహాలకు పంచామృతాభిషేకాలు నిర్వహించి, నూతన వస్త్రాలంకారణ చేసి, కుంకుమార్చన చేశారు. సాయంత్రం గ్రామస్థులు సమూహికంగా గ్రామ దేవతులకు బోనాల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి స్వగృహం నుండి ఎమ్మెల్యే దంపతులు సుజాత మదన్‌రెడ్డిలు వారి కుటుంబ సభ్యులు బోనాలను తీసుకురాగా, గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి ఇందిర,



గ్రామ దేవతులకు బోనాలతో ఊరేగింపు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు, గ్రామస్థులు

మాజీ ఎంపిపి చిలుముల పద్మ నర్సింహ్మారెడ్డి, మట్ట నీరజ బుచ్చిరెడ్డిల ఇండ్ల నుండి సైతం గ్రామ దేవతులకు బోనాలను స్వయంగా ఊరేగించారు. శివ సత్తుల విన్యాసాల నడుమ డిజేసౌండ్ మధ్య యువకుల కేరింతలు, ఆటపాటలతో గ్రామ దేవతులకు బోనాలను అత్యాంత్య సుందరంగా తీశారు. ఆనంతరం గ్రామ దేవతాలాయాలకు చుట్టు ప్రదక్షిణలు చేసి, అమ్మవార్ల ఎదుట బోనం నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వీరి తోపాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా, గ్రామ వార్డు సభ్యులు సంబారపు తిరుమల్లేశ్, కారోబార్ యేల్లం, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పావులా వడ్డీ ప్రోసిడింగ్‌లు అందజేస్తున్న సర్పంచి స్వరాజ్యలక్ష్మి

## పావులా వడ్డీ ప్రొసీడింగ్‌లు పంపిణీ

**శివ్వంపేట, మార్చి 12 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం గూడూరు, ఉసిరికపల్లి గ్రామాల్లోని డ్వాక్రా గ్రూపుల మహిళా సంఘాల సభ్యులకు గాను మహిళలకు పావులా వడ్డీ రుణాల ప్రొసిడింగ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు గ్రామంలో సర్పంచి స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్, ఉసిరికపల్లి గ్రామంలో సర్పంచి బాబురావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని సర్పంచులు స్వరాజ్యలక్ష్మి, బాబురావులు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని వారు గుర్తుచేశారు. మహిళా గ్రూపు సంఘాల సభ్యులు ఐక్యంగా ఉన్నప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మర్రి సత్తిరెడ్డి, గోవింద్‌నాయక్, మండల పార్టీ బీసీసెల్ అధ్యక్షులు జి.శ్రీనివాస్‌గౌడ్, సీసీలు మమత, వీవోఏ పంబాల సుజాత, లత, సంతోష, నాయకులు భిక్షపతిగౌడ్ ఉన్నారు.

### ఇంద్రకరణ్‌లో మెగా హెల్త్ క్యాంప్

**కంది, మార్చి 12, ప్రభాతవార్త:** మండలంలోని ఇంద్రకరణ్ గ్రామంలో ఆదివారం కల్వకుంట్ల ఉదయ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో 500 మందికి డాక్టర్లు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందచేశారు. అంతకుముందు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురష్కరించుకుని బర్త్‌డే కేక్‌ను కట్ చేసి నోటిని తీపిచేసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా క్రికెట్ బ్యాట్, బాస్కెట్ బాల్ సెట్, పుస్తకాలు, వాటర్‌బాటిళ్లు, పెన్నులు అందించినట్లు ఉదయ్ పేర్కొన్నారు.

## చౌదర్‌పల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**తలకొండపల్లి మార్చి12,ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సర్పంచ్ చంద్రయ్య పేర్కొన్నారు. ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నిధులు ఎన్ఆర్ఈజీఎస్ నుండి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ సహకారంతో మంజూరైన 5లక్షల రూపాయల సిసి రోడ్డు పనులకు సర్పంచ్ చంద్రయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తన యుడు రామస్వామి,మాజీ ఎంపిటిసి భగవాన్ రెడ్డి,వార్డు మెంబర్ శ్రీను, మాజీ సర్పంచ్ బల మైసయ్య,మాజీ వార్డు మెంబర్ శేఖర్, స్కూల్ వైస్ చైర్మన్ మల్లయ్య, కృష్ణారెడ్డి, బాల్ జంగయ్య, సిఆర్‌పి మల్లేష్, కృష్ణయ్య, శ్యాంసుందర్, శేఖర్‌గౌడ్, ప్రసాద్, శ్రీశైలం,వెంకటయ్య, లక్ష్మయ్య, బాలయ్య, జగన్, ధనంజి, రామస్వామి, నాగయ్య, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తుల్జా భవానీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూజలు

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 12, ప్రభాత వార్త:** మండలంలోని కాచవాని సింగారంలో నూతనంగా నిర్మించిన శ్రీ తుల్జా భవానీ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఆదివారం జరిగిన విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనం తరం మంత్రి మాట్లాడుతూ దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలుగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డికి ఆలయ నిర్వహకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమానికి మంత్రితో పాటు జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి, గ్రామ సర్పం చ్ కొంతం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకు లు రమేశ్, కొర్రెముల సర్పంచ్ ఒరుగంటి వెంకటేశ్ గౌడ్, స్థానిక పంచాయతీ వార్డు సభ్యురాలు ఒరుగంటి సరళ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

**మేడ్చల్, మార్చి 12. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో శ్రీ బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగు తున్నాయి. గత మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో ఆదివారం ఉదయం వేద స్వస్తి గవ్యాంత పూజలు, వాస్తు నవగ్రహా హోమం. అవాహిత మండల హో మాలు, చండీ హోమం, బింబ శుద్ధి, జలాధివాసము, నీరాజన మంత్ర పుష్పము తదితర కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు మద్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్మదా గోపాల్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజ హరినాథ్, మాజీ సర్పంచ్ సాయికుమార్, ఉప సర్పంచ్ శివలక్ష్మి, నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కిరణ్ పంతులు, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**కోహెడ, మార్చి 12, ప్రభాతవార్త:** మండలపరిధిలోని తంగళ్లపల్లి గ్రామంలో ఒక వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ ఆదివారం తెలిపారు. గ్రామానికి చెందిన శివకుమార్ చిన్న కూతురు అనారోగ్యానికిగురై బాధపడుతుండడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో జీవితంపై విరక్తి చెంది ఉరేసుకొని అత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ వివరించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

మండల పరిధిలోని తంగళ్ళపల్లికి చెందిన విలేకరి ముని తండ్రి రాజేశం నాలుగురోజుల క్రితం మృతి చెందగా బిఆర్ఎస్ నాయకులు గవ్వ కిషన్‌రెడ్డి, అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కమిటీ సభ్యులు గవ్వ వంశీధర్‌రెడ్డిలు అదివారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు.

**అప్పుల బాధతో మరో వ్యక్తి...**

**పాపన్నపేట, మార్చి 12, ప్రభాతవార్త:** చేసిన అప్పులు తీర్చే మార్గం లేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని సాగసానిపల్లిలో శనివారం రాత్రి జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన బత్తుల ప్రభాకర్(42) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. అవసరానికై మెదక్ పట్టణానికి చెందిన పెద్ద లక్ష్మి, చిన్న లక్ష్మివద్ద గతంలో 10వేల రూపాయలను అప్పుగా తీసుకున్నాడన్నారు. చేసిన అప్పు తీర్చకపోవడంతో అసలుతో పాటు వడ్డీతో సహా 85వేల రూపాయలకు చేరుకున్నాయన్నారు. గజ్వేల్‌కు చెందిన పూజ వద్ద 40 వేల రూపాయలను అక్టోబరు 22న అప్పు చేశాడన్నారు. పూజ వద్ద చేసిన అప్పును సైతం తీర్చకపోవడంతో ఆగ్రహించిన పూజ ప్రభాకర్‌ను గజ్వేల్‌కు తీసుకుపోయి నాలుగురోజులపాటు పనులు చేయించుకుని వదలిపెట్టిందన్నారు. స్వగ్రామానికి చేరుకున్న ప్రభాకర్ చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక సతమతమయ్యాడన్నారు. ఈ నెల 9న ప్రభాకర్ భార్య మాణెమ్మ డబ్బుల కోసం బంధువు రాజు వద్దకు వెళ్లిందన్నారు. మనోవేదనకు గురైన ప్రభాకర్ ఈ నెల 11న శనివారం రాత్రికి ప్రభాకర్ తన ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## చికిత్స పొందుతూ యువకుడి మృతి

**పాపన్నపేట, మార్చి 12, ప్రభాతవార్త:** అనారోగ్యంతో అవస్థలు పడుతూ జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని లక్ష్మీనగర్‌లో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రత్న ప్రసాద్ (45) గత కొంత కాలంగా అనారోగ్యంతో అవస్థలు పడుతున్నాడు. ఆస్పత్రులకు వెళ్లినా ఆరోగ్యం కుదుటపడకపోవడంతో జీవితంపై విరక్తి చెందిన ప్రసాద్ ఈ నెల 9వ తారీఖున పురుగుల మందు సేవించగా విషయం గమనించిన కుటుంబ సభ్యులు మెదక్‌లోని ఏరియా ఆస్పత్రికి తరలించగా ప్రథమ చికిత్సలు అందించి మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌కు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స అందుకుంటూ ఆదివారం ప్రసాద్ తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు.